క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



చెన్నారావుపేట: తెలంగాణ దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు రౌతు రమేష్ తన తండ్రి మనోహర్ ట్రస్ట్ ద్వారా లింగగిరి గ్రంథాలయానికి గ్రూప్స్ ఇతర విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సంపదకు గ్రంథాలయాలు నిలయాలు అన్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆచార్య ఎర్రగట్టు స్వామి గ్రంథాలయం చైర్మన్ బర్ల ప్రవీణ్ పుస్తకాలు అందించిన రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా బ్యాంకు లీగల్ అడ్వైజర్‌గా శివానంద్



నర్సంపేట: నర్సంపేట పాకాల మహిళా బ్యాంకు లీగల్ అడ్వైజర్‌గా పెండెం శివానంద్‌ను బుధవారం పాకాల మహిళా బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి నియమించారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ మహిళా బ్యాంక్ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. న్యాయసేవ సదస్సులతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన పాలకర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇమ్మడి పద్మ, గౌర్రె రాధ, గుడిశాల వనజ, గండు శ్రీదేవి, మాణిక్యం, రంజిత్, కీసరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి అధికారులకు శిక్షణ




గీసుకొండ: మండలంలోని కొనాయమాకుల రైతు వేదికలో మండల బూత్ స్థాయి అధికారులకు బుధవారం తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు జాబితా రెండో సవరణలో భాగంగా ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపు గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమలంట బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన విద్యార్థులు



గీసుకొండ: మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని మామునూరు ఫోర్త్ బెటాలియన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 8, 9వ తరగతుల విద్యార్థులు 68 మంది ఫీల్డ్ విజిట్‌లో భాగంగా బుధవారం సందర్శించారు. జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, రిసోర్స్‌పెర్సన్ గూడ సరోజనలు వారికి గ్రామ అభివృద్ధి గురించి, ఆదర్శంగా నిలిచిన తీరును వివరించారు. పాఠశాల టీచర్లు రేణుకాదేవి, అజ్మత్‌బేగం, కె. కుమారస్వామి పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ



నర్సంపేట రూరల్ : పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి నర్సంపేట డివిజన్ కన్వీనర్ చింతం సిద్ధూ మాదిగ, ఎంఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, ఎంఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి చిలుముల్ల సృజన్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా అర్శం ప్రేమ్ మాదిగ, అధికార ప్రతినిధి వేల్పుల అన్వేష్, ఉపాధ్యక్షుడు వేల్పుల భార్గవ్, తప్పెట్ల సుష్మ, కార్యదర్శిగా కోడూరి పుష్ప, మద్ది హన్సిక, దండు సంజన, ప్రధాన కార్యదర్శిగా చిలువేరి రచన, సహాయ కార్యదర్శిగా కనకం బ్లెస్సీ, కార్యవర్గ సభ్యులుగా నవ్య, నందిని, సృజన, రవితేజ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ

- సంగెం, నర్సంపేట, చెన్నారావుపేట మండలాల్లో స్వాముల పూజలు
- భక్తులకు అన్నదానం



సంగెం : గవిచర్లలో మహాపడిపూజలో పూజలు, అభిషేకాలు చేస్తున్న అయ్యప్పస్వాములు

సంగెం: అయ్యప్ప శరణం... స్వామియే శరణం అనే నామస్మరణతో గవిచర్ల గ్రామం మార్మోగిపోయింది. బుధవారం మండలంలోని గవిచర్లకు చెందిన వజ్జశేవుల రాజు నారికేల గురుస్వామి కుటీరంలో గణపతి, లక్ష్మీదేవి అయ్యప్ప పూజలు, పదునెట్టాంబడి 18 కలశములతో మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు.గురుస్వామి రఘునందన్ ఆధ్వర్యంలో స్వామివారికి పాలపుష్పాలు, సుగంధ ద్రవ్యాలచే అభిషేకాలు పూజలు జరిపించారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు పాడిన పాటలు మంత్రముగ్దులను చేశాయి. కార్యక్రమంలో వివిధ గ్రామాల్లోని అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో బుధవారం 23వ మండల పూజ మహోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు నిరాకర సాహూ అయ్యప్పస్వామికి అభిషేక పూజలు నిర్వహించగా స్వాములు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శింగిరికొండ వీరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు, నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్, ములుగు అశోక్, తాటికొండ శ్రీనివాస్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్, జంగిలి రమేష్‌రమాదేవి, దేషు, శివకుమార్, సుజాత, ఓంసాయి రియల్ ఎస్టేట్స్, రాహుల్ వర్మ, మధుసూదన్‌దేవకిలు అయ్యప్పస్వాములు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, శ్రీరాంతఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, శింగిరికొండ వేణుగోపాల్, రామ్ రాజ్‌అరుణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నర్సంపేట: అయ్యప్పస్వామికి నైవేద్యం తీసుకొస్తున్న అన్నదాతలు



నర్సంపేట: భిక్ష చేస్తున్న అయ్యప్పస్వాములు

ఘనంగా అయ్యప్ప పటం పూజ

చెన్నారావుపేట: మండల కేంద్రంలో అయ్యప్ప పటం, పడిపూజ కార్యక్రమం స్వాములు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గురుస్వామి గౌడిశాల సురేందర్ ఇంట్లో అయ్యప్ప నామస్మరణ భజనతో పూజలు నిర్వహించారు. స్వామివారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు గోపాల్‌స్వామి, మహేందర్, కృష్ణ, సురేందర్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌లో రికవరీకి ఆదేశాలు

రాయపర్తి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ ప్రజావేదికలో విచారణ జరిపి సంబంధిత అధికారులను రికవరీకి ఆదేశించారు. బుధవారం రెండోరోజు ప్రజావేదికలో ఉపాధి హామీ పనులపై విచారణ జరపగా అధికారులు, సిబ్బందిపై ఉన్న రూ.55,441 రికవరీకి ఆదేశించారు. మొత్తం కూలీల ఖర్చు రూ.6కోట్ల 14 లక్షల 49వేలు కాగా మెటీరియల్ రూపేణా రూ.1కోటి 9లక్షల 64వేల 74 వినియోగించినట్లు ఆడిట్‌లో తెలిపారు. మొత్తం రూ.7కోట్ల 23 లక్షల 69వేల 62లకు ఆడిట్ చేసినట్లు తెలిపారు. రికవరీలో విచారణ జరిపి ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్, పీఆర్ ఏఈ, ఏపీఓ, లబ్ధిదారుల నుంచి ఫెనాల్టీల రూపేనా మొత్తం రూ.55,441 రికవరీ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ వసుమతి, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ పద్మనాభరెడ్డి, ఎస్సార్పీ మౌనిక, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ హర్షిత, ఎంపీడీఓ కిషన్, ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపీఓ కుమార్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావేదికలో వివరాలను సేకరిస్తున్న అధికారులు

ఎమ్మెల్యేను కలిసిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

నర్సంపేట: నర్సంపేట డివిజన్ తెలంగాణ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, లీడ్ ఫౌండేషన్ బాధ్యుడు కాసుల రవికుమార్, స్వేచ్ఛశ్రీ బాధ్యులు మైసా వసంత, వినియోగదారుల మండలి బాధ్యుడు ఈగ సత్యనారాయణ, నాగెల్లి సారంగం, సంస్థల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు మొక్క అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థల బాధ్యులు

మహిళల ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

రాయపర్తి: తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ధర్మసమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూడిద సునీల్ కోరారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే ఉచిత ప్రయాణం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.1లక్ష సంపాదించే ఉద్యోగులకు వర్తింప చేయకూడదన్నారు. ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ నష్టాన్ని భరించే ఆటో కార్మికులకు నెలకు రూ.3 వేలను ఆర్థిక సాయంగా అందించాలన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్‌పార్టీ మండల నాయకులు గారె వెంకటస్వామి, బూడిద అశోక్, వేల్పుగొండ స్వామి, కె.సదానందం, శ్రీను పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

బీకోజీనాయక్ తండాలో సంబురాలు



రవీంద్రనాయక్ స్వగ్రామంలో సంబురాలు చేసుకుంటున్న తండా వాసులు

సంగెం: బీకోజీనాయక్ తండాకు బానోత్ రవీంద్రనాయక్ హెల్త్ డైరెక్టర్‌గా ఇన్‌చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆయన స్వగ్రామంలో సంబురాలు అంబరాన్నంటాయి. హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న గడల శ్రీనివాసరావు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలపడం, కొత్తగూడెం ఎమ్మెల్యే టికెట్ ఆశించడం వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ రవీంద్రనాయక్‌ను హెల్త్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బీకోజీనాయక్ తండావాసులు బుధవారం సంబురాలు చేసుకున్నారు. మండల ప్రజలు, అధికారులు, ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్‌బాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

పర్వతగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే సంక్షేమ పథకాలు గ్రామాల్లో చేరే విధంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం మండల కేంద్రానికి వస్తున్నందున విజయోత్సవ ర్యాలీ, సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, సీనియర్, జిల్లా నాయకులు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు కుసం రాంచందర్, పోకల శంకర్, సీనియర్ నాయకులు భిక్షపతి, కత్తుల ఐలయ్య, సోమారం ఎంపీటీసీ సరోజిని, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌నాయక్, అనిల్‌రావులను శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఘనంగా అనాథ వృద్ధుల దినోత్సవం



వృద్ధురాలికి నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ప్రతినిధులు

వర్ధన్నపేట: పట్టణ కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో బుధవారం బాలవికాస సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాత ఎలమంచిలి శ్రీనివాస్, బాలవికాస కో ఆర్డినేటర్ సరళ, మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథులుగా హాజరై 21 గ్రామాలకు చెందిన 47 మంది అనాథ వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.2,500 విలువ చేసే నిత్యావసర వస్తువులు, ట్రంక్ పెట్టె తదితర సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో తమను భాగస్వాములను చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దాతలను వెతికి వారి ద్వారా అనాథలకు ఎంతో సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, రాణి, అనురాధ, స్వాతి, చందన తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పర్వతగిరి: సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అరూరి రమేశ్



రాయపర్తి: మైలారంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ కుమార్ గౌడ్

పర్వతగిరి: స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ బుధవారం ఆమె పరామర్శించారు. అనంతరం మండలంలోని కల్లెడకు చెందిన పాత్రికేయుడు ముంజాల రాజు సోదరుడు సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రమేశ్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, పాక్స్ చైర్మన్ మనోజ్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, సర్పంచ్‌లు వెంకన్న, బాబు, యశోద, ఎంపీటీసీ భాస్కర్, ఉపసర్పంచ్ జనార్దన్, కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్‌అలీ, మాజీ సర్పంచ్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని మైలారంలో మృతి చెందిన చెందిన యాట వెంకన్న, ఈర్ల సత్తయ్య కుటుంబాలను జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో గ్రామపార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సారయ్య, వెంకన్న,పరుపాటి రవీందర్‌రెడ్డి,యాకన్న,వెంకటయ్య, చందునాయక్, కుమార్, తదితరులు ఉన్నారు.

పోలింగ్ బూత్‌లు లేక అవస్థలు

- పోలింగ్ కేంద్రాలు లేని గ్రామాలు ఆరు
- ఓటు వినియోగించుకోలేక పోతున్న వృద్ధులు
- ఓటు కోసం మూడు కిలోమీటర్ల పరుగులు

దుగ్గొండి: మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా 49 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. గతంలో 23 జీపీలు ఉండగా గతంలోనూ 49 పోలింగ్ బూతులే ఉన్నాయి. నూతనంగా 11 జీపీలు ఏర్పడ్డాయి. కాని నేటికి ఆయా గ్రామాల్లో పోలింగ్ బూతులు లేవు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బూతులు లేని గ్రామాలలో వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఓటు హక్కును వినియోగించుకోలేక పోయారు. ఇలా మండలంలోని పోలింగ్ కేంద్రాలు లేని గ్రామాలు 6 ఉన్నాయి.. గిర్ని బావి జీపీ పరిధిలో 936 ఓటర్లు ఉన్నారు. వీరిలో 600 మంది మందపల్లిలో, 336 మంది తొగర్రాయిలో ఓట్లు వేస్తున్నారు. గుడ్డెలుగుపల్లిలో 640 మంది ఓటర్లు ఉండగా మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముద్దునూరుకు వెళ్లి ఓట్లు వేయాల్సి వస్తుంది. చంద్రయ్యపల్లిలో 650 మంది ఓటర్లు ఉండగా వీరు మల్లంపల్లికి వెళ్లి ఓట్లు వేస్తున్నారు. జాఫర్‌పల్లి, స్వామిరావుపల్లి గ్రామాలు కలిపి నూతనంగా స్వామిరావుపల్లి జీపీ ఏర్పడింది. 464 మంది ఓ టర్లు ఉన్నారు. స్వామిరావుపల్లిలోని 314 మంది మైసంపల్లిలో, 154 మంది ఉన్న జాఫర్‌పల్లి వాసులు దుగ్గొండిలో ఓట్లు వేస్తున్నారు. రాజ్యతండాలో 418 మంది ఓటర్లు ఉండగా వారంతా ట్రాక్టర్లలో అడవిరంగాపురంలో ఓటు వేస్తున్నారు. శివాజీనగర్‌లో 360 మంది ఓటర్లు ఉండగా వారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న రేకంపల్లికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.ఆయా గ్రామాల్లో కనీ సం 2 నుంచి 4 కిలోమీటర్ల దూరం వెళ్లి ఓట్లు వే యాల్సి వస్తుందన్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రానున్న పార్లమెంట్ ఎన్నికల వరకైనా ఆ రు గ్రామాల్లో నూతనంగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గిర్నిబావి గ్రామ పంచాయతీ కార్యాలయం

మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది



మా గ్రామం ముద్దునూరు జీపీకి శివారు గ్రామంగా ఉండేది. గత ఆరేళ్ల క్రితం నూతన పంచాయతీగా ఆవిర్భవించింది. ఎన్నికల్లో ఓటు వేయడానికి 3 కిలోమీటర్ల దూరంలోని ముద్దునూరుకు నడుచుకుంటూ వెళ్లి 4వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తున్నాం. గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఉంటే సౌకర్యంగా ఉంటుంది..

– జంగిలి రవి, గుడ్డెలుగులపల్లి

పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి



మా తండాలో 418 ఓట్లు ఉ న్నాయి. నాకు తెలిసిన ప్పటి నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిరంగాపురం గ్రామానికి పోయి ఓ టు వేయాల్సి వస్తుంది. ఇప్పుడు నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పడి. ఇక్కడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తే వందశాతం పోలింగ్ నమోదవుతుంది.

– బానోతు రవీందర్‌నాయక్, సర్పంచ్, రాజ్యతండా

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



పథకాల గురించి స్క్రీన్‌పై వివరిస్తున్న అధికారులు

రాయపర్తి: మండలంలోని సూర్యతండాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా స్క్రీన్‌పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు కెనరా బ్యాంకు మేనేజర్ వెంకటేష్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం అనే అంశంపై వికసిత్ భారత్ రాయబారి సదస్సులో భాగంగా స్క్రీన్‌పై వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మూనావత్ అమ్మిమాంజ్యానాయక్, ఎంపీటీసీ వెంకన్న, కృషి విజ్ఞానకేంద్రం అధికారి అరుణ్‌జ్యోతి, సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి రవీందర్, రైతు కోఆర్డినేటర్ శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

30న జాతీయ లోక్‌అదాలత్

సంగెం: జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలనుసారం జిల్లా కోర్టు ప్రాంగణం హనుమకొండలో నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై ఎం.భరత్ తెలిపారు. ఈ నెల 30న శనివారం నిర్వహించే ఈ లోక్‌అదాలత్‌లో క్రిమినల్, సివిల్, భూ త గాదాలు, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కే సులు, వివాహ, కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, ప్రీ లిటిగేషన్, బ్యాంక్ సంబంధిత కేసులు, చిట్ ఫండ్ సంబంధిత కేసులు, ఇతర రాజీపడే కేసులను పరిష్కరిచడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని సూచించారు. ఎస్సై 871268 5243, కోర్టు కానిస్టేబుల్ ఎస్.కిశోర్ 9951536419, పి. కిషన్ 8317640042 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పోలెపాక అనిత, పీఈటీ భీమగాని ముఖర్జీ తెలిపారు. ఎ.ధర్మతేజ, ఎన్.అనిక్, జె.నందిని గురువారం నుంచి నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇటీవల హనుమకొండలో జరిగిన క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అలాగే, గొర్రెకుంట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.విజయవర్ధన్ ఇదే విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం జ్యోతిర్మయి, పీఈటీ జలగం రఘువీర్ తెలిపారు.

కీర్తన ఎంపిక

దుగ్గొండి: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎ.కీర్తన ఎంపికైందని హెచ్‌ఎం భద్రమ్మ తెలిపారు. ఈనెల 14న కాకతీయ యునివర్సిటీలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో కీర్తన ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి నిర్మల్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కీర్తన ఆడనున్నట్లు తెలిపారు. ఈమేరకు కీర్తనను పీఈటీ వీరగోని స్వప్న, సర్పంచ్ చుక్క రమేష్, విద్యాకమిటీ చైర్మన్ జగదీశ్వర్, ఉపాధ్యాయులు అభినందించారు.



విజయవర్ధన్



ధర్మతేజ



అనిక్



నందిని



కీర్తన